క్లుప్తంగా

ఎమ్మెల్సీ కవితను కలిసిన డాక్టర్ రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయంలో పూజలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రం లోని తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం భక్తులు ఘనంగా పూజలు చేపట్టారు. ప్రధాన అర్చకులు కలకోట రామానుజచార్యులు, కలకోట రంగాచారి, భక్తులు కొలిపాక సతీష్, తెల్లాకుల రామకృష్ణ, యాద శ్రీనివాస్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు తీవ్రగాయాలు

దేవరుప్పుల: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి ఇద్దరు గీత కార్మికులు తీవ్ర గాయాలపాలైన సంఘటన గొల్లపల్లి, పెద్దమడూరులో చోటుచేసుకుంది. శనివారం గొల్లపల్లిలో తీగల పరశురాములు, పెద్దమడూరులో గొడిశాల శ్రీనివాస్ రోజువారీగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడగా తీవ్రగాయాలయ్యాయి. అపస్మారక పరిస్థితిలోకి వెళ్లిన ఇద్దరిని జనగామ ఏరియా ఆస్పత్రిలో చేర్పించి అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నెవెంకట మల్లయ్య ఇరువురిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకున్నారు.

'పశువైద్య సిబ్బంది నిర్లక్ష్యం.. దూడ మృతి'

పాలకుర్తి టౌన్: పశువైద్యశాల సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమ దూడ మృతి చెందిందని మండల కేంద్రానికి చెందిన రైతు నాగులాంచ మధు ఆరోపించారు. శనివారం దూడ పాలు తాగడం లేదని వైద్యం చేయాలని వైద్య సిబ్బందిని కోరగా, పశువైద్యసిబ్బంది ఒకరు ఇంటికి వచ్చి ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికి దూడ మృతి చెందిందని బాధిత రైతు తెలిపారు. ఈ విషయంపై పశువైద్యాధికారి అశోక్‌రెడ్డిని వివరణ కోరగా దూడ పాలు తాగడం లేదని తమ సిబ్బంది న్యూరో కేర్ ఎవిల్ ఇంజక్షన్ ఇచ్చారని తెలిపారు. దీంతో ఎలాంటి ప్రమాదం ఉండదని అశోక్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బచ్చన్నపేట: అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే హమీద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బచ్చన్నపేట వాగులోనుంచి ఇసుకను ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తుండగా మండల కేంద్రంలో పోలీసులు ఆపి అనుమతి పత్రాలు చూపించమన్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో దాచేపల్లి అశోక్‌కు చెందిన ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారమని చెప్పారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

'ఫిర్యాదు వెనుక మాజీ మంత్రి, కాంగ్రెస్ కోవర్టుల కుట్ర'

పాలకుర్తి టౌన్: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కుట్ర చేసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిపై కొంత మంది కోవర్ట్ కాంగ్రెస్ నాయకులతో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేయించారని పాలకుర్తి, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కుమారస్వామి, సురేష్‌నాయక్, సురేష్, జాటోతు నెహ్రూ, ఎర్రబెల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

'కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి'

దేవరుప్పుల: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీసీ జనాభా దామాషా ప్రకారం సామాజిక న్యాయం చేసేందుకు ఇచ్చిన కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని సత్వరమే అమలు చేయాలని గీత కార్పొరేషన్ తొలి చైర్మన్ పల్లె రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు బూడిద ప్రశాంత్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నరసయ్య, సోమనర్సయ్య సోమనర్సయ్య, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ: పట్టణంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న టీచర్లతో విద్యార్థులు



జనగామ: మహిళా పోలీసులను సత్కరించిన సీఐ దామోదర్‌రెడ్డి



దేవరుప్పుల: ర్యాలీ తీస్తున్న 'బాలయేసు' విద్యార్థులు



ఘనంగా మహిళా దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, టీచర్లు, జీపీ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులను శాలువాలతో సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి అన్నిరంగాల్లో రాణించి సమానత్వం కోసం పోరాడాలని అన్నారు. కాగా, దేవరుప్పులలో బాలయేసు ఇంగ్లిష్‌మీడియం పాఠశాల విద్యార్థులు, జనగామ పట్టణంలో సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జనగామ రూరల్: సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ తీస్తున్న మహిళలు



జనగామ రూరల్: బీజేపీ ఆధ్వర్యంలో..



నర్మెట: మాట్లాడుతున్న ఎస్సై నైనాల నరేశ్



బచ్చన్నపేట: మాట్లాడుతున్న ఏడీఏ రామారావు



లింగాలఘణపురం: బీజేపీ కార్యాలయంలో..



పాలకుర్తి టౌన్: పోలీస్‌స్టేషన్‌లో..



చిల్పూరు: చిన్నపెండ్యాలలో..



జనగామ: రుద్రమదేవి వృద్ధాశ్రమంలో..



జఫర్‌గఢ్: తిడుగులో..



కొడకండ్ల: సన్మానం పొందిన టీచర్లు



జనగామ: ఆర్టీసీ డిపోలో..



జనగామ: రెడ్డికిట్టీ పార్టీలో వీరనారీమణుల వేషధారణలో..



తరిగొప్పుల: కేక్ కట్ చేస్తున్న మహిళలు



రఘునాథపల్లి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

హైవేపై ప్రమాదకర బావిని పూడ్చండి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాజు



బావిని చూపుతున్న నాయకులు

రఘునాథపల్లి: నిడిగొండ వద్ద జాతీయ రహదారి పక్కనే ప్రమాదకరంగా ఉన్న బావిని వెంటనే పూడ్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శనివారం నిడిగొండలో సీపీఎం మండల కమిటీ, గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రమాదకరంగా ఉన్న బావిని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నిడిగొండ జాతీయ రహదారి పక్కనే నిరుపయోగంగా ఉన్న వ్యవసాయ బావి ప్రమాదకరంగా పొంచి ఉందన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పాడుబడిన బావిని వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు నామాల యాదగిరి, కడారి అంజనేయులు, గోపగోని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు



పగుళ్లు ఏర్పడిన రోడ్డును చూపుతున్న నాయకులు

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా చేపట్టారని సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, పార్టీ గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాయకులు పరిశీలించి మాట్లాడారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి వారం గడవక ముందే కుంగిపోయి పగుళ్లు ఏర్పడిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాగరాజు, రాజు, రాపర్తి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



తరిగొప్పుల: అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల శాంతమ్మ, వెంకటయ్యల జ్ఞాపకార్థం మనుమడు హరిప్రసాద్ సహకారంతో అక్కరాజుపల్లి క్రాస్‌రోడ్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం రేయిన్ బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బోగం అనూప్, అక్తర్, రవీందర్, రాజు, పాల్గొన్నారు.

సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం రేవంత్‌రెడ్డి సభకు సంబంధించి అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లను ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శివునిపల్లిలో వ్యవసాయ మార్కెట్ సమీపాన సీఎం బహిరంగ సభా స్థలంతో పాటు వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసే స్థలాలను కలెక్టర్ రిజ్వాన్‌బాషాతో కలిసి శనివారం పరిశీలించారు. ముందుగా విద్యుత్ సబ్‌స్టేషన్ సమీప స్థలంలో నిర్మించే వంద పడకల ఆస్పత్రి, పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని సందర్శించారు. మండల పరిషత్ కార్యాలయ స్థలంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ ఆఫీసెస్ కాంప్లెక్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక రైతువేదికలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, డీపీఓ స్వరూపరాణి, ఎన్పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్‌ఈ సుధీర్, ఏసీపీ భీమ్‌శర్మ, ఆర్‌డీఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం, కలెక్టర్ రిజ్వాన్ బాషా

'పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు'

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ నిబంధనల్ని విస్మరిస్తూ పార్టీపై, పార్టీ నేతలపై విమర్శలు చేస్తే పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తప్పవని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి కొందరు ఉద్దేశ్యపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు ఏమాత్రం సమంజసం కాదన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం సీఎం వస్తుండగా అడ్డుకుంటామనడంలో ఆంతర్యమేమిటన్నారు.

పుష్పలతకు పురస్కారం



దేవరుప్పుల : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ సినోడ్ ఆధ్వర్యాన శనివారం హైదరాబాద్ నారాయణగూడలో నిర్వహించిన కార్యక్రమంలో కడవెండికి చెందిన జెరిపోతుల పుష్పలతకు విశిష్ట పురస్కారం లభించింది. గ్రామీణ ప్రాంత మహిళలను పలు రంగాల్లో చైతన్య పర్చినందుకు ఈ గౌరవం దక్కింది.

తిడుగుకు బస్సు సౌకర్యం కల్పిస్తా..

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్: తిడుగు గ్రామానికి బస్సు సర్వీసు తీసుకరావడంతో పాటు తాను కూడా అదే బస్సులో మీ గ్రామానికి వచ్చి ప్రారంభిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆ గ్రామ మహిళలకు హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన మహిళలు హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. 20 ఏళ్లుగా తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానన్నారు. వరంగల్ బస్టాండ్ నుంచి ఐనవోలు గర్మిళపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్‌గఢ్‌కు వెళ్లే విధంగా చూస్తానని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని ఆయన సూచించారు.

విజయవంతం చేయాలి

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఈ నెల 16వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తారని, ఈ సందర్భంగా నిర్వహించే సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని నిడిగొండ, పడమటిగూడెం, ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మితండా గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఫతేషాపూర్‌లో బీజేపీ, బీఆర్ఎస్ నుంచి శివార్ల జనార్దన్, మోటె అనిల్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు వేసి సాదరణంగా ఆహ్వానించారు. అయా సమావేశాల్లో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా యూత్ అధ్యక్షుడు బొనాసి క్రాంతికుమార్, మంద రమేష్, నామాల బుచ్చయ్య, కావటి బాస్కర్‌యాదవ్; లింగాల జోగారెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎండీ షబ్బీర్, శ్రవణ్‌కుమార్, వెంకటేష్‌యాదవ్, నీలం యువరాజ్, రంగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింతగా బలోపేతం చేసేలా బాధ్యతగా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు సీహెచ్.నరేందర్‌రెడ్డి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, ఛాగల్లు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. నీల గట్టయ్య, చింత ఎల్లయ్య, గన్ను నర్సింహులు, సింగపురం వెంకటయ్య, నీల శ్రీధర్, బూర్ల శంకర్, తోట సత్యం, కిషన్‌రాజ్, సారయ్య, గట్టు రమేష్, నీల వీరస్వామి, సోమన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: ఈ నెల 16వ తేదీన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య కోరారు. ఈ మేరకు పలు గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అధ్యయనోత్సవాలు

● నేడు విశ్వక్సేన పూజతో బ్రహ్మోత్సవం ప్రారంభం



చిల్పూరు: శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి శనివారం రాత్రి వరకు అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యాన అధ్యయనోత్సవాలు పూర్తయినట్లు ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. వేడుకల నేపథ్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణ, చలువ పందిళ్లను వారు పరిశీలించారు. ఆదివారం విశ్వక్సేన పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.జూనియర్ అసిస్టెంట్ మోహన్, వీరన్న ధర్మకర్తలు గనగోని రమేష్, గోలి రాజశేఖర్, వెంకటేశ్వర్లు, మహేష్, రాజయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

బహుజనులు ఐక్యం కావాలి

● ఉద్యమ రాష్ట్ర నేత వీజీఆర్

స్టేషన్‌ఘన్‌పూర్: బహుజనులు రాజ్యాధికారం దిశగా బహుజనులంతా రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యం కావాలని బహుజన ఉద్యమ రాష్ట్రనేత నారగోని వీజీఆర్ అన్నారు. బహుజన ఐక్య వేదిక నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యాన ఛాగల్లు మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి అధ్యక్షతన శనివారం స్థానికంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రాజ్యాధికారంతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సరైన రాజ్యాంగ ఫలాలు అందుతాయని, ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అక్కినపెల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ముద్దపాటి సూర్యనారాయణ, ఉబ్బని భిక్షపతి, రాజు, సందుల రాజన్న, ఎదునూరి వెంకట్రాజం, సానాది రాజు, పైస రాములు, రాజన్న, ఊరడి శ్రీనివాస్, రాజశేఖర్, ఐలపాక శ్రీను, మారపాక కుమార్, కిమానాయక్, తాళ్ళపెల్లి యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారగోని వీజీఆర్

గోదావరి జలాల పంపింగ్ షురూ..

జనగామ: ధర్మసాగర్ నుంచి గండి రామారం రిజ్వర్వాయర్కు గోదావరి జలాల పంపింగ్ మొదలైందని జనగామ ఇరిగేషన్ ఈఈ మంగీలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి (ఆదివారం) బొమ్మకూరు రిజ్వర్వాయర్ పంపింగ్ ప్రారంభం అవుతుందని, అక్కడ లెవల్ పూర్తయిన వెంటనే గోదావరి నీటిని విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

బచ్చన్నపేట: గోదావరి జలాలను మండలంలోని అన్ని గ్రామాలకు అందించాలని కోరుతూ నేడు (ఆదివారం) మండల కేంద్రంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పుష్కలంగా గోదావరి జలాలు వచ్చేవని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అన్నదాలకు శాపంగా మారిందన్నారు. ఈ ధర్నాలో అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, కనుకయ్య, స్వామి ఉన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత

బచ్చన్నపేట: తమ్మడపల్లి గ్రామంలో నిర్వహించనున్న బీరప్ప–కామరాతిల కల్యాణానికి హాజరు కావాలని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డితో పాటు పలువురు నాయకులకు గ్రామ బీరప్ప గొల్లకురుమ సంఘం నాయకులు శనివారం పత్రికలు ఇచ్చి ఆహ్వానించారు.

కంచనపల్లి సొసైటీ చైర్మన్ ఆత్మహత్యాయత్నం

రఘునాథపల్లి: కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చీమలపాటి రవీందర్ కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రవీందర్‌తో మధ్యాహ్న సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య గొడవ జరిగింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రవీందర్ తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు.

సంక్షిప్త సమాచారం

కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.

బీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా కిషన్‌నాయక్

దేవరుప్పుల : బంజారా హక్కుల పోరాట సమితి–లంబాడా ఐక్యత జిల్లా అధ్యక్షుడిగా భూక్య కిషన్ నాయక్‌ను నియమించినట్టు ఆ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ మహేందర్ నాయక్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భూక్యా వెంకట్ నాయక్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ లంబాడీల హక్కుల సాధన కోసం పనిచేస్తున్న సంఘము నియమ నిబంధనలకు అనుకూలంగా పనిచేస్తూ కృషి చేస్తానని, త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కమిటీలు విస్తరింపజేస్తామన్నారు. తన నియమాకానికి పాటుపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నిక

తరిగొప్పుల: యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన సుంకరి రవీందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ సమక్షంలో మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ యాదవ సంఘం సమస్యలపై పోరాడతానని అన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రవీణ్

రఘునాథపల్లి: నిడిగొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వాతాల ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం గ్రామశాఖ అధ్యక్షుడు ఎండీ అబ్బాస్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నూతన యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రవీణ్, కార్యదర్శి సుదమల్ల స్వరాజ్, ఉపాధ్యక్షులుగా చేబెల్లి వీరేష్, చింత మహేందర్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా మైలారపు స్వరూప, ఉపాధ్యక్షులుగా బిర్రు శైలజ, చెబెల్లి సుద, తిప్పారపు మరియ, ప్రధాన కార్యదర్శిగా జక్కుల ఉమ, సహాయ కార్యదర్శులుగా వాతాల నాగమణి, వాతాల ఉమ, కోశాధికారిగా స్రవంతి, సలహాదారులుగా బిర్రు లక్ష్మి, తూడి కవిత, సోషల్ మీడియా వారియర్లుగా తిప్పారపు వినోద్, సురేష్, మహేందర్, స్వరాజ్, ప్రవీణ్, శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.